హదీసు 17 الحديث

# ఉత్తమం

عَنْ أَبِي يَعْلَى شَدَّادِ بْنِ أَوْسٍ (رضي الله عنه) عَنْ رَسُولِ اللَّهِ (صلى الله عليه وسلم) قَالَ: "إنَّ اللَّهَ كَتَبَ الْإِحْسَانَ عَلَى كُلِّ شَيْءٍ، فَإِذَا قَتَلْتُمْ فَأَحْسِنُوا الْقِتْلَةَ، وَإِذَا ذَبَحْتُمْ فَأَحْسِنُوا الذِّبْحَةَ، وَلْيُحِدَّ أَحَدُكُمْ شَفْرَتَهُ، وَلْيُرِحْ ذَبِيحَتَهُ".

رَوَاهُ مُسْلِمٌ [رقم: ١٩٥٥].

## పదాల విశ్లేషణ

**كَتَبَ** 'కతబ' :
(క్రియ) : లిఖించాడు, ఆదేశించాడు, విధివ్రాత వ్రాసి వుంచాడు.

**عَلَى كُلِّ شَيْءٍ** 'అలా కుల్లి షైయ్యిన్':
లో 'అలా' అనే పదం 'ఫీ' అర్థంలో వాడబడింది. అంటే ప్రతి వస్తువులో అనిఅర్థం.

**فَإِذَا قَتَلْتُمْ** 'ఫఇజా ఖతల్తుమ్ ' :
జిబహ్ చేయుటానికి సంకల్పము చేసు-కున్నప్పుడు.

**فَأَحْسِنُوْا الْقِتْلَةَ**
'ఫ అహ్సినుల్‌ఖిత్లహ్':
చక్కటైన/ మేలైన రీతిలో జిబహ్ చేయండి.

**اَلشَّفْرَةُ** 'అష్ షఫ్రతు':
(ఏక) : (బహు) 'షిఫారున్' شِفَارٌ
చాకు ,కత్తి.

**رَاحَ** 'రాహ' :
(క్రియ) : శాంతి చేకూర్చాలి.

## అనువాదం

హజ్రత్ అబూ యాలా షద్దాద్ బిన్ ఔస్ (ﷺ) కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఇలా ప్రబోధించారు: "నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి పనిని ఉత్తమంగా నిర్వర్తించటం విధిగా చేశాడు. కనుక మీరు (ఒక ప్రాణిని)చంపినప్పుడు ఉత్తమ రీతిలో చంపండి. (జంతువుల్ని) 'జిబహ్' చేసినప్పుడు ఉత్తమమైన రీతిలో 'జిబహ్' చేయండి. మీరు తమ కత్తిని సానపట్టించుకోండి. ఇంకా తమ 'జిబహ్' చేయబడే జంతువుకి సుఖాన్ని కలుగజేయండి".

---

**పుస్తక సూచనలు**

సహీహ్ ముస్లిం-1955 .
రియాజు- పేజి 820, హ640.
(సహీహ్ ముస్లిం, జంతువేట ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. ఏ కార్యాన్నైన ఉత్తమంగా చేయాలని ఆదేశం ఇవ్వబడింది.
2. ప్రతి కార్యములోనూ దాని స్థితిని బట్టి ఉత్తమంగా నిర్వర్తించాలి.
3. **'జిబహ్'** చేసేటప్పుడు ఉత్తమంగా చేయుట **'వాజిబ్'** తప్పని సరి.
4. **'జిబహ్'** చేయదలచినప్పుడు ఆయుధాన్ని సాన పట్టించుకోవలెను, జంతువు పట్ల కరుణ కలిగి యుండలెయును. దీనికి ఆధారం: "తమ కత్తిని సానపట్టించుకోండి. ఇంకా తమ **'జిబహ్'** చేయబడే జంతువుకి సుఖాన్ని కలుగజేయండి".
5. చంపేటప్పుడు శిక్షించడముగాని, విలక్షణమైన ఆదర్శం కావాలనిగాని ఆలోచన వుండకూడదు. అలాంటి ఆలోచనను వారించబడింది.
6. పశువు పట్ల కరుణ కలిగివుండాలి. అది బ్రతికివున్ననూ, చనిపోయివున్ననూ.
7. కార్యాన్ని పరిపూర్ణంగా చేయటం **'ముస్తహబ్'**.
8. సంతానముతోనూ, భార్యతోనూ ఉత్తమంగా మెలగాలి. దీనికి ఆధారం: **"నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి పనిని ఉత్తమంగా నిర్వర్తించటం విధిగా చేశాడు."**

## హదీసు ఉల్లేఖులు

### హజ్రత్ అబూ యాలా షద్దాద్ బిన్ ఔస్ (రజి) :

షద్దాద్ బిన్ ఔస్ పేరు, 'కున్నియత్' అబూ యాలా, అన్సారుల్లోని వారు కాబట్టి అన్సారి, మదని అని పేర్కొబడ్డారు. 'హస్సాన్ బిన్ సాబిత్' (رضي الله عنه) యొక్క తమ్ముడి కొడుకు. జ్ఞానము మరియు సహనము పై పట్టుత్వవం కలిగిన వారు. 58 వ హి.శ.లో 75 సంవత్సరాల వయస్సు పొంది 'షామ్'లో మరణించారు. انا لله وانا اليه راجعون

(రి.సా. ఉర్దు-1, పేజి:120)